ఆంధ్రజ్యోతి
WWW.ANDHRAJYOTHY.COM

హనుమకొండ రూరల్
HANUMAKONDA RURAL ■ శుక్రవారం 20 జూన్ 2025
• పరకాల • నడికూడ • ఆత్మకూరు • దామెర • శాయంపేట • ఎల్కతుర్తి • భీమదేవరపల్లి • కమలాపూర్ • ఐనవోలు • ధర్మసాగర్


# ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## డీపీఎస్ చైర్మన్ రవికిరణ్‌రెడ్డి

ధర్మసాగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులను దేశం గర్వించే ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడమే ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లక్ష్యమని పాఠశాల చైర్మన్ రవికిరణ్ రెడ్డి అన్నారు. గురువారం పెద్దపెండ్యాల ఢిల్లీ పబ్లిక్ స్కూల్ 12వ ఫౌండేషన్ డేను పురస్కరించుకొని ఆయన జెండాను ఎగుర వేశారు. అనంతరం విద్యా ర్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. క్రమ శిక్షణ విలువతో కూడిన విద్యతోనే ఈ స్థాయికి చేరుకున్నామన్నారు. అందుకు పాఠశాల ప్రారంభం నుంచి సేవలందించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. సుదీర్ఘ ప్రస్థానంలో పొందిన అనుభవాలను విద్యార్థులతో చైర్మన్ పంచుకున్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృ తిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రాజిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఉన్నారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చైర్మన్ రవికిరణ్ రెడ్డి